ప్రజాశక్తి
ఆదివారం 23 ఏప్రిల్ 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

భక్తిశ్రద్ధలతో రంజాన్



ఐజిఎంసి స్టేడియంలో ముస్లిముల ప్రార్థనలు, సింగ్‌నగర్లో ముస్లిములకు మజ్జిగ పంపిణీ చేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తదితరులు

ముస్లిం సోదరులకు శనివారం రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం ఈద్‌గాహ్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఈదుల్ ఫితర్ నమాజ్ కార్యక్రమం జరిగింది. శనివారం ఉదయం 7 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో జనాబ్ రఫీక్ అహ్మద్ ఈద్ సందేశం అందచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పండుగ అంటే దానాల పండుగ అన్నారు. ఇంకా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలల్లోనూ ముస్లిములు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

(వార్తలు లోపలి పేజీల్లో)

నేడు గన్నవరంలో

సిపిఎం, సిపిఐ బహిరంగ సభ

హాజరుకానున్న బి.వి.రాఘవులు, కె.రామకృష్ణ

ప్రజాశక్తి - గన్నవరం

కేంద్రంలోని బిజెపి మోడీ పభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 14 నుంచి 30వ తేదీ వరకూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార భేరీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం 4 గంటలకు కృష్ణాజిల్లా గన్నవరం మూడు బొమ్మల సెంటర్‌లో బహిరంగ సభ జరుగుతుంది. ఈసభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు పాల్గొంటారు. ఈ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, సిపిఐ జిల్లా నాయకులు కెవివిఎన్.ప్రసాద్ కోరారు.

మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, చిత్రంలో కేశవరావు,హరిబాబు, నాగమణి

నీటి ప్రాజెక్టులపై కమిటీ

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్

వార్త మెయిన్‌లో

రాజధానిలో ముదురుతున్న

ఇళ్ల స్థలాల వివాదం

ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చేందుకు సన్నాహాలు

ప్రజాశక్తి - గుంటూరు ప్రతినిధి

రాజధాని గ్రామాల్లో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన పేదలకు ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈమేరకు గత నెల 21న ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. దీనిపై రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై విచారించిన హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఇళ్ల స్థలాల కేటాయింపును వ్యతిరేకిస్తూ రైతులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచించింది. హైకోర్టు నిర్ణయం కోసం వేచిచూడకుండా ప్రభుత్వం ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధిత గ్రామాల్లో భూములను అభివృద్ధి చేస్తోంది. మొత్తం 20 లే అవుట్లలో స్థలాలను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందు కోసం టెండరు పద్ధతికాకుండా పనులను నామినేషన్ పద్ధతిపై కేటాయించారు.రాజధానిలోని కృష్ణాయపాలెం, వెంకటపాలెం, నిడమర్రు, కురగల్లు, మందడం, ఐనవోలు గ్రామాల పరిధిలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 48,218 మందికి ఉచితంగా ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు అధికారులు ఇప్పటికే లబ్ధిదారులను గుర్తించారు. ఈనెలాఖరులోగా వీటికి సంబంధించిన పట్టాలు ఇచ్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సిఆర్‌డిఏ పరిధిలో మొత్తం 900.97 ఎకరాల భూమి పేదల ఇళ్లకోసం కేటాయించారు. ఐనవోలు, మందడం, కృష్ణాయపాలెం, నవులూరు, కురగల్లు, నిడమర్రు ప్రాంతాల్లో పేదలకు ఇళ్లపట్టాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చట్టంలో మార్పులు చేసింది. ఐదు గ్రామాల పరిధిలో సంబంధిత భూములను గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల కలెక్టర్లకు అప్పగించింది. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు పనులు ప్రారంభించాలని ప్రభుత్వం సిఆర్‌డిఏ అధికారులకు సూచించింది. ఇందుకు వ్యతిరేకంగా సోమవారం నుంచి ప్రజాచైతన్యయాత్ర నిర్వహించాలని అమరావతి జెఎసి నిర్ణయించింది. ఇందుకోసం ఈ ఐదు గ్రామాల్లో ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రజా చైతన్యయాత్ర నిర్వహించాలని జెఎసి నాయకులు నిర్ణయించారు. కృష్ణాయపాలెం నుంచి నిడమర్రు వరకు పాదయాత్ర చేయనున్నారు. ఓవైపు అమరావతిని అభివృద్ధి చేయకుండా నాలుగేళ్లుగా పట్టించుకోని ప్రభుత్వం ఇతర ప్రాంత వాసులకు స్థలాలు ఇవ్వడం ఏమిటని రైతులు ఆయా గ్రామాల్లో లే అవుట్ల ఏర్పాటుకు వచ్చిన అధికారులను అడ్డుకుంటున్నారు. భూముల చదునుకోసం (మిగతా 6లో)

ధర లేదు...కొనుగోలూ లేదు...

అయోమయంలో జొన్న, మొక్కజొన్న రైతులు ❁కనిపించని కొనుగోలు కేంద్రాలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

జొన్న, మొక్కజొన్న పండించిన రైతులు, కౌలురైతులు తమ పంట ఎక్కడ అమ్ముకోవాలో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ముందు క్వింటా ధర రూ.3 వేలకు ప్రయివేటు వ్యాపారులు రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేశారు. వర్షాల తర్వాత ధర రూ.1800 నుంచి రూ.1900లకు పడిపోయింది. రైతుల నుంచి నేరుగా పంటలను కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వం నేటికీ కొనుగోలు చేయని పరిస్థితి నెలకొంది. దీంతో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. జొన్న, మొక్కజొన్నకు రూ.1,962 ప్రభుత్వం కనీస మద్దతు ధరగా నిర్ణయించింది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ఎకరాకు రూ.6 వేల నుంచి రూ.10 వేల వరకు నష్టపోతున్నారన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో మొక్కజొన్న 23,320 ఎకరాలు, జొన్న 1855 ఎకరాల్లోను, కష్ణాజిల్లాలో మొక్కజొన్న 15,877, జొన్న 4,772 వేల ఎకరాల్లోనూ రైతులు రెండో పంటగా సాగు చేశారు. అలాగే దళ్వా వరి సాగు కూడా వేలాది ఎకరాల్లో సాగు చేశారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీస మద్దతు ధర, ధాన్యం రైతులకు ఇచ్చినట్లు కాటా కూలి, రవాణా ఛార్జీలు, సంచులు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. జొన్న, మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం విజయవాడ రూరల్ మండల

నాయకులు గుంటక చిన వెంకటరెడ్డి, మాతంగి ఆంజనేయులు డిమాండ్ చేస్తున్నారు. రైతులు దళారుల చేతుల్లో నష్ట పడకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. రాయలసీమ జిల్లాల్లో ఇప్పటికే జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అలాగే ఎన్‌టిఆర్, కష్ణా జిల్లాల్లోనూ కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్

ప్రజాశక్తి-కంచికచర్ల : ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ పండుగను శనివారం కంచికచర్ల మండలం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక వసంత కాలనీతో పాటు గ్రామంలో గల రెండు మసీదుల్లో ఉదయం పూట ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు కౌగలించు కొని శుభాకాంక్షలు తెలిపారు. బంధువులు, స్నేహితులకు మిఠాయిలు పంపిణీ చేశారు. పట్టణ వైసిపి అధ్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, తదితరులు కంచికచర్ల లో గల మసీదులకు వెళ్ళి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. పరిటాల, గని ఆత్కూరు, చెవిటికల్లు, పెండ్యాల,మోగులూరు తదితర గ్రామాల్లో మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఐజిఎంసి స్టేడియంలో ప్రత్యేక ఈదుల్ ఫితర్ నమాజ్

పెద్ద సంఖ్యలో పాల్గొన్న ముస్లింలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం ఈద్‌గాహ్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఈదుల్ ఫితర్ నమాజ్ కార్యక్రమం జరిగింది. శనివారం ఉదయం 7 గంటలకు జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం ఈద్గా కమిటీ అధ్యక్షులు కాలేషావలి, ప్రదానకార్యదర్శి షేక్‌మునీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రార్థనకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా ప్రముఖ వక్త జనాబ్ రఫీక్ అహ్మద్ ఉర్దూలో ఈద్ సందేశం అందచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పండుగ అంటే దానాల పండుగ అన్నారు. ఈప్రత్యేక ప్రార్థనలలో శాసన సభ్యులు మల్లాది విష్ణు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్, ఈద్ గాహ్ కమిటీ సభ్యులు మౌలానా బాక్బుల్ నద్వి, అన్వర్ భాష, షఫీ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ :** విజయవాడలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముస్లీంసోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు. అజిత్‌సిం గ్‌నగర్, ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం, ఇతర ఈద్గాల వద్ద జరిగిన ప్రార్థనలో ఎమ్మెల్యే విష్ణు పాల్గొని ముస్లీంసోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, ముస్లీంసోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణలంక, రాణిగారితోట, గవర్నర్‌పేట, సూర్యారావుపేట, గాంధీనగర్, మధురానగర్, అయోధ్యనగర్ తదితర ఏరియాల్లోని ఈద్గాల వద్ద ముస్లీంసోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. రంజాన్ పండుగలను అత్యంత భక్తిశ్రద్ధలతో ముస్లీంసోదరులు జరుపుకున్నారు. సిపిఎం, సిపిఐ, వైసిపి, టిడిపి, కాంగ్రెస్ ఇతర రాజకీయపక్షాల నేతలు ముస్లీం సోదరులకు వేర్వేరుగా రంజాన్ సుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రుహుల్లా, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ పట్టణంలోని ఈద్గా వద్ద భారీ సంఖ్యలో ముస్లిం మైనార్టీలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నందిగామ మండలంలోని పల్లగిరి, రుద్రవరం, రామిరెడ్డిపల్లి, జొన్నలగడ్డ, అడవి రావులపాడు, పెద్దవరం, కందాపురం తదితరు గ్రామాల్లో మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు పలువురు టిడిపి, వైసిపి సిపిఎం, సిపిఐ నాయకులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం మైనార్టీ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. **ప్రజాశక్తి-మైలవరం :** స్థానిక ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వసంత కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పవిత్రతకు, త్యాగానికి,సోదర భావానికి చిహ్నమైన రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరంలోని ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రభుత్వవిప్, శాసన సభ్యులు సామినేని ఉదయభాను శుభాకాంక్షలు తెలిపారు. శనివారం బలుసుపాడు రోడ్డు ఈద్గా లో జరిగిన రంజాన్ ప్రార్థనలో శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నెల రోజుల పాటు నియమ, నిష్టలతో కఠిన ఉపవాస వ్రతం ఆచరించే ఈ పుణ్య రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని, సేవా దకృథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అక్బర్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మరియు ఈద్గా కమిటీ ప్రెసిడెంట్ షేక్ మొహిద్దిన్, మసీదు కమిటీ ప్రెసిడెంట్ జలీల్, షాదీ ఖానా కమిటీ ప్రెసిడెంట్ ఎక్బైడ్ భాష,పట్టణ ప్రభుత్వ ఆస్పటల్ అభివద్ధి కమిటీ సభ్యులు అక్బర్ ఖాన్, ఈద్గా వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అలీ,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఈద్గా వద్ద జరిగిన రంజాన్ ప్రత్యేక నమాజులో ముస్లింలతో కలిసి పాల్గొని నమాజ్ చేసిన అనంతరం ముస్లిం సోదరులకు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలను తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ సత్తార్, సయ్యద్ అన్వర్,షేక్ మధార్ సాహెబ్, షేక్ నూరుద్దీన్, షేక్ అక్బర్ ,షేక్ నాగుల్ మీరా ,షేక్ అస్లాం, షేక్.ఇంతియాజ్, సైధా,ఉమర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు :** తిరువూరులో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే రక్ష ణనిధి వైసిపి నాయకులతో కలిసి ప్రార్థ నలో పాల్గొన్నారు. టిడి పి నియోజకవ ర్గ ఇన్ ఛార్జ్ శావల దేవదత్తు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-వీరులపాడు :** వీరులపాడు మండలంలోని జుజ్జూరు గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా గ్రౌండ్ను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, వైస్ ఎంపీపీ నాగుల్ మీరా ఐదు లక్షల రూపా యలు ఆర్థిక సాయంతో నిర్మించిన ఈద్గా గ్రౌండ్‌ను ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోటేరు ముత్తారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల రమేష్ బాబు, మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ చిన్న మీరా, షేక్ జానీ, సాహెబ్ డాక్టర్ మీరా సాహెబ్ ఎస్ కే సుభాని తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి :** మండలంలోని పొలంపల్లి, డబ్బాకుపల్లి, వత్సవాయి, మక్కపేట, మంగోల్లు, భీమవరం, తదితర గ్రామాల్లో శనివారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింలు ఉదయం మసీదులకు వెళ్లి ప్రార్థనలు చేపట్టారు. ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం :** మండలంలోని ఊటుకూరు, జింకలపాలెం, గోసవీడు, వినగడప, గంపలగూడెం, తదితర గ్రామాల్లో రంజాన్‌ను ఘనంగా నిర్వహించారు. **విజయవాడ :**కానూరు సనత్‌నగర్‌లోని మస్జీద్ ముబారక్ ఆధ్వర్యంలో కానూరు పిన్నమనేని టీచర్స్ కాలనీ, పంట కాలువ రోడ్డు లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ముస్లిం దేవుడికి దగ్గరయ్యే మాసమే ఈ రంజాన్ అని వైయస్సార్ సిపి ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ సిద్ధిక్ అన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న సిహెచ్.బాబూరావు

విజయవాడలో పార్థనల్లో పాల్గొన్న ఎంఎల్ఎ విష్ణు

జగ్గయ్యపేటలో పార్థనల్లో పాల్గొన్న ఎంఎల్ఎ ఉదయభాను

మైలవరంలో పాల్గొన్న ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్

తిరువూరులో పాల్గొన్న ఎంఎల్ఎ రక్షణనిధి

నందిగామలో పాల్గొన్న ఎంఎల్ఎ జగన్‌మోహన్‌రావు

కంచికచర్లలో...

కానూరులో...

మద్యం మత్తులో ఎస్ఐపై వీరంగం

- ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-విజయవాడ : ఓ దిన పత్రిక జిల్లా బ్యూరో ఇంచార్జి నక్కా వెంకట్రావు (వెంకట్)తో పాటు మరో ఇద్దరు వ్యక్తులను కృష్ణలంక పోలీసులు అరెస్టు చేశారు. విధి నిర్వహణలో వున్న ఎస్ఐపై మద్యం మత్తులో విచక్షణ కోల్పోయిన వెంకట్ ముఠా అర్ధరాత్రి వీరంగం వేశారు. ఇటీవల జరిగిన ఈ ఘటన వివరాల్లోకి వెళితే.. కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని రాణిగారితోటలోని కొప్పోలు శ్రీనివాసచౌదరికి చెందిన షామియానా దుకాణంలో సూర్య వెంకట్ సహా మరికొంత మంది మద్యం సేవిస్తూ వున్నారు. ప్రతిరోజూ మద్యం సేవించడం, రోడ్డుపై వెళ్లే వారిపై దౌర్జన్యానికి దిగడం వీరికి పరిపాటి కావడంతో, చుట్టుపక్కల వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడికి చేరుకున్న సెక్టార్ ఎస్ఐ కృష్ణసాయి.. మద్యం మత్తులో అనుచితంగా ప్రవర్తిస్తున్న వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో రెచ్చిపోయిన సూర్య వెంకట్, కొప్పోలు శ్రీనివాస చౌదరి, అతడి బావమరిది అశోక్ తదితరులు పోలీసులపై దౌర్జన్యానికి దిగారు. ఎవడొస్తాడో రండి.. ఇక్కడి నుంచి ఎవరినీ తీసుకెళ్లడానికి ఒప్పుకునేది లేదంటూ వెంకట్ చిందులేశాడు. ఆ క్రమంలోనే విచక్షణ కోల్పోయి ఎస్ఐ చొక్కా కాలర్ పట్టుకుని దాడికి దిగారు. విషయం తెలుసుకున్న కష్ణలంక ఇన్‌స్పెక్టర్ ఎం. దుర్గారావు ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకొని అల్లరిమూకలను చెదరగొట్టారు. పీకల్లోతు మద్యం సేవించిన వెంకట్ సీఐపై కూడా బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంకట్ తదితరులపై ఐపీసీ 353 సెక్షన్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు, బస్టాండు ఎదురుగా వున్న ఓ లాడ్జిలో దాక్కున్న వెంకట్‌ను అరెస్టు చేశారు. మద్యం సేవించి అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, పోలీసులపై దౌర్జన్యానికి దిగిన వెంకట్.. గతంలోనూ కృష్ణలంకలో ఓ మహిళపై వేధింపులకు పాల్పడ్డాడు. వెంకట్ వేధింపులకు తాళలేక సదరు మహిళ ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు.

పిడుగుపాటుకు వస్తువులు ధ్వంసం

ప్రజాశక్తి-మైలవరం : ఇంటి ఆవరణంలో ఉన్న కొబ్బరి చెట్టు పై పిడుగు పడటంతో గహంలోని వస్తువులన్నీ ధ్వంసమైన సంఘటన మండలంలో మర్సుమల్లి గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి మండలంలో పలు గ్రామాలలో ఈదురు గాలులు, వీసటంతోపాటు చిరు జల్లులు, పిడుగులు పడ్డాయి. ఈ నేపథ్యంలో మర్సుమల్లి గ్రామానికి చెందిన వడ్డే శ్రీనివాసరావు ఇంటిలోని కొబ్బరి చెట్టుపై పిడుగు పడడంతో ఇంట్లో ఉన్నటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులైన టీవీ, ఫ్రిజ్, మోటార్లు,ఏసీలు, పాడైపోయాయి. చుట్టుపక్కల గహాల్లోని విద్యుత్ మీటర్ల, మోటార్లు సైతం ధ్వంసం అయ్యాయి. శనివారం మాజీ మంత్రి తెదేపా రాష్ట్ర నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు సంఘటన స్థలానికి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడలోని 62, 63 డివిజన్‌లోని సుందరయ్యనగర్ మసీదు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మత సామరస్యాన్ని దెబ్బతీస్తున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం 62,63, డివిజన్ డివిజన్ కార్యదర్శులు బొంగు రాంబాబు, రామాంజనేయులు. సిపిఎం నాయకులు. పి సాంబిరెడ్డి, బి అమ్ములు, యు శివ లింగేశ్వరరావు, చంద్ర శేఖర్, భారతి, కె. సతీష్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని రేణుకమ్మ అమ్మవారి దేవాలయ పరిసర ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. 4.5 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన రోడ్లు పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వైఎస్సార్సీపీ నాయకులు తన్నీరు నాగేంద్ర, రేణుకమ్మ అమ్మవారి దేవాలయ కమిటీ సభ్యులు,వార్డు నాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధరిత్రి దినోత్సవం

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక వికాస్ తరంగణి ఆధ్వ ర్యంలో ధరిత్రి దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మొదటగా గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలు ప్లకార్డులు బూని మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారిద్దామని, తదితర నినాదాలు చేశారు. అనంతరం స్థానిక భజన మందిరం వద్ద వేసవిని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. మొదటి రోజు ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు.కార్యక్రమంలో అధ్యక్షురాలు కొల్లా కష్ణకుమారి, సభ్యులు పాల్గొన్నారు.

ఓ పక్క ఉక్కపోత... మరోపక్క కరెంట్‌కోత...

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల విద్యుత్ అధికారుల నిర్ణయాలు మండల ప్రజలకు శాపంగా మారింది. ప్రతిరోజూ ఏదో ఒక సాకుతో సుమారు మూడు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం

చేస్తున్నారు. అసలే వేసవిలో ఎండలు తీవ్రత పెరగడంతో పాటు వడగాలుల ప్రభావం కూడా అధికమవుగా విద్యుత్ అధికారులు ఎడాపెడా విద్యుత్ కోతను విధించడంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి కోడూరు లో అధికారులు తమ ఇష్టానుసారంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో అన్ని తరగతుల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి లోనౌతున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలోనే అధికారులు ఈ తరహా కోతలు విధించడంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ట్రూ అప్, కస్టమర్, సర్‌ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగం కన్నా చార్జీల రూపంలో ప్రజల దగ్గర నుంచి డబ్బులు అధికంగా దండుకోవడమే కాకుండా ఇలా ఎడాపెడా విద్యుత్ కోత విధించి విద్యుత్ అధికారులు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండల ప్రజలు మండిపడుతున్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్

శ్రీకాకుళంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళంలో కీర్తిశేషులు కొండవీటి రత్నకుమారి జ్ఞాపకార్థం ఆమె భర్త వైసీపీ జిల్లా కార్యదర్శి కొండవీటి కృష్ణమూర్తి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని స్థానిక ఎస్సై కూచిపూడి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. అనంతరం పేదలకు నూతన వస్త్రాలు, అన్నదానం ఎస్ఐ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో కొండవీటి కుటుంబ సభ్యులు కొండవీటి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గంగానమ్మతల్లి 12వ వార్షికోత్సవ జాతర

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలోని శ్రీ గంగానమ్మ తల్లి 12వ వార్షికోత్సవ జాతర మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి భక్తులు శనివారం జలాభిషేకం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఒక్కొక్క ఇంటికి ఒక్కొక్క బిందె నీళ్లతో అమ్మవారికి నీళ్లు పోశారు. అనంతరం పోతురాజు గెడను గ్రామంలో ఊరేగించారు. అనంతరం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ గంగానమ్మ తల్లికి కొసరాజు వంశీయులు మొదటి పూజ నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి జాతర మహోత్సవాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు.

పూజల్లో పాల్గొన్న మహిళలు

విగ్రహాన్ని ఆవిష్కరించిన పేర్ని నాని

జ్యోతిబా పూలేను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

బందరు శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జ్యోతిబాపూలే ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి, బందరు శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య (నాని) సూచించారు. ఎల్ఐసి, ఒబిసి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఎల్ఐసి డివిజన్ కార్యాలయం ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతిబాపూలే విగ్రహాన్ని శనివారం పేర్ని వెంకట్రామయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త జ్యోతిబాపూలే విద్య అందించడం కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భావితరాలకు గుర్తుండిపోయే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష కార్యదర్శులు పి.సుబ్రమణ్యం, డి.శ్రీనివాస్, ఎస్ సి,ఎస్టీ సంఘ నాయకులు సురేష్,బుల్లయ్య,క్లాస్ 1 సంఘ నాయకులు శ్రీనివాస్, ఐ సి ఇ యు డివిజన్ కార్యదర్శి జి.కిషోర్ కుమార్,మరియు వెంకటేశ్వరావు, బీ.సీ సంక్షేమ సంఘం కష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం మరియు ఎల్ ఐ సి ఉద్యోగులు , కోమటి శ్రీనివాస్, జోగి శివ, నడకుదుటి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ రవి, చేబోయిన కోటేశ్వరరావు, జన్ను గోవిందు, పుట్టి రాజశేఖర్, ఎం. పవన్, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఆదరణ ఓర్వలేకే వైసిపి దాడులు

మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో శుక్రవారం చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌పై వైసీపీ మూకల రాళ్లదాడి ప్రభుత్వ దాడిగానే భావించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఖండించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బహిరంగ సభ స్థలానికి రోడ్ షో గా వస్తుండగా వైసీపీ మంత్రి ఆదిమూలపు సురేష్, ఆయన అనుచరులు చంద్రబాబు కాన్వాయ్ పైన చంద్రబాబునాయుడు పైన రాళ్ల దాడికి పాల్పడ్డారన్నారు. హఠాత్తు గా జరిగిన ఈ ఘటనతో చంద్రబాబుకు రక్షణగా ఉన్న ఎన్ ఎస్ జి కమాండోస్ వెంటనే రక్షణగా నిలబడటంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారని తెలిపారు. పోలీసులు చోద్యం చూస్తూ కూర్చున్నారే కానీ వారిని కనీసం ఆపే ప్రయత్నం చేయకపోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించే విషయమన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సభలకు వస్తున్న అనూహ్య ప్రజాధరణను చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలతోనే వైసీపీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని విమర్శించారు. మంత్రి హోదాలో చొక్కా విప్పి వీధి రౌడీలా ప్రవర్తించిన ఆయన తీరు చూస్తుంటే సమాజం సిగ్గుతో తలవంచుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.

రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలి

ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్‌బాబు

ప్రజాశక్తి-ఘంటసాల

ఉమ్మడి కృష్ణాజిల్లాలో పట్టు పురుగులు పెంపకం, ముడిపట్టు తయారీలో వెలువోలు ఎస్సీ రైతులు తమ ప్రత్యేకత చాటుకుంటున్నారని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్

ఎస్‌సి రైతులతో మాట్లాడుతున్న సురేష్‌బాబు

బాబు తెలిపారు. వెలివోలు పట్టు పరిశ్రమ రైతుల ఆహ్వానం మేరకు పట్టుపురుగుల పెంపక కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. పట్టు పురుగుల పెంపకం,ముడి పట్టు తయారు విధానాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ చల్లపల్లి మండలం వెలువోలు లంక భూముల్లో గత 40 సంవత్సరాలుగా పట్టుపురుగుల పెంపకం, ముడి పట్టు తయారీపై ఆధారపడి 140 కుటుంబాలకు పైగా ఎస్సీ రైతులు జీవనం సాగిస్తూ ఉన్నారని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ రూపంలో అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ పట్టుపురుగుల పెంపకంలో వెలువోలు ఎస్సీ రైతులు తమ ప్రత్యేకత చాటుకోవడం అభినందనీయమన్నారు. లంక భూములపై ఉన్న కోర్టులో కేసులను పరిష్కరించి రైతులకు శాశ్వత భూపట్టాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టుపురుగుల పెంపకానికి అవసరమైన అదనపు షెడ్ల నిర్మాణం, వ్యవసాయ మోటర్ల ఏర్పాటు, కరగట్ట నుండి లంక భూములకు వెళ్లడానికి కాలిబాట వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సదుపాయాల కల్పన కృషి చేస్తానని సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మేడేపల్లి సుబ్బారావు, పట్టు పరిశ్రమ రైతులు పెనుమత్స ప్రభాకరరావు, కొడాలి శ్రీనివాసరావు, కుంపటి పవన్ కుమార్, ఆశీర్వాదం, విజయ్ కుమార్ పిచ్చియ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం, సిపిఐ ప్రచారభేరీ

ప్రజాశక్తి - మొవ్వ

ప్రజా వ్యతిరేక,నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం..దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సిపిఎం, సిపిఐ సంయుక్తంగా ఈనెల 30వ తారీకు వరకు నిర్వహిస్తున్న ప్రచారభేరి కార్యక్రమం శనివారం సాయంత్రం మండల కేంద్రంమైన మొవ్వలో కోలాహలంగా జరిగింది. ఈ సందర్భంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీల నేతలు ప్రధాన వీధుల్లో కరపత్రాలు

ప్రచారంలో పాల్గొన్న నాయకులు

పంపిణీ చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ప్రజలపక్షాన నిత్యం ఫోరాట పటిమ చూపే ఎర్రజెండా శ్రామికులకు ప్రజల నుండి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

సాదర ఆధరణ లభించింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శీలం నారాయణరావు, రవి,లాజర్,పెదముత్తేవి సంసోను, కాకి రాజశేఖర్, సిపిఐ నేతలు దగాని సంగీతరావు, కోసూరు వెంకట అప్పారావు, బోరుకాటి నరసింహారాజు, ప్రాజర్లమెహర్ అలీ (మేల్ రాజ్) తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల :** చల్లపల్లి మండలంలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో సమావేశమైన సిపిఎం, సిపిఐ నేతలు గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఈనెల 27న చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల్లో, 28న అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలంలో ప్రచార భేరీ సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యద్దనపూడి మధుసూదనరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, సిపిఎం నాయకులు వాకా రామచంద్రరావు, గొల్ల సాంబశివరావు, దోనే సహదేవుడు మేడేపల్లి వెంకటేశ్వరరావు, బండి ఆదిశేషు, పోలాబత్తిన మోహన్ రావు, కుంపటి బాబురావు, సిపిఐ నాయకులు పెనుమత్స రాజారత్నం, కూరపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో 'మా నమ్మకం నీవే జగన్'

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి సచివాలయం పరిధిలో మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహ సారథులు, వాలంటీర్ల సమక్షంలో పిఎసిఎస్ అధ్యక్షుడు, వైసిపి నాయకుడు తుమ్మల కోటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ గుమ్మడి ప్రీతి, దర్శి రత్నకుమారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి వివరించారు. ఇంకా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించి త్వరగా నూరు శాతం ప్రభుత్వ పథకాల అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు కోటేశ్వరరావు కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ సారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

భారాలు మోపుతున్న బిజెపిని గద్దెదించాలి

● సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్ శ్రీనివాస్

విజయవాడరూరల్‌లో...

తిరువూరులో...

ప్రజాశక్తి -విజయవాడ రూరల్ : అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమై, జనంపై రోజురోజుకూ విపరీతంగా భారాలు మోపుతున్న బీజేపీని ఓడించి దేశాన్ని రక్షించాలని సీపీఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్సీహెచ్ శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రూరల్ మండలం, నున్న గ్రామంలో శనివారం ప్రచారభేరి లో కరపత్రాలు పంపిణీ చేశారు. పలు కూడలి లలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మనువాద మతోన్మాద విధానాలతో ప్రజల్ని నిలువునా చీలుస్తున్న బీజేపీ పాలన నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కరోనా మహమ్మారి మొత్తం మానవాళినీ ఆర్థిక వ్యవస్థనూ అతలాకుతలం చేసిన కాలంలో సైతం ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా అదానీ గ్రూప్ కంపెనీల ఆస్తులు అనేక వందల రెట్లు పెరిగిన వాస్తవం చూస్తుంటే మోడీ ప్రభుత్వం ఎవరికి ఊడిగం చేస్తోందో ఇట్టే అవగతమవుతుందని విశదీకరించారు. కార్మికులు, కర్షకులు సహా అన్ని వర్గాల ప్రజానీకం ఏకోన్ముఖంగా ఈ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మాతంగి ఆంజనేయులు, నాయకులు జీవీ రంగారెడ్డి, గుంటక చిన వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. పలుచోట్ల మోడీ వ్యతిరేక వ్యాఖ్యానాలు వినిపించాయి. **ప్రజాశక్తి -తిరువూరు** : దేశాన్ని కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ అస్తులను కట్టబెట్టి, అన్ని వర్గాల ప్రజ లపై భారాలుమోపుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం, సిపిఐ చేపట్టిన ప్రచారభేరి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు శనివారం తిరువూరులో విస్తత ప్రచారం నిర్వహించారు. బస్టాండ్ ఔట్ గేటు నుండి మెయిన్ రోడ్డు పొట్టి శ్రీరాముల విగ్రహం వరకు ప్రదర్శన చేసుకుంటూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్ర మంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యద ర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసా ద్, నాయకులు ఎం.ప్రభా కరరావు, ఎస్వీ.భద్రం, సాంబారు వెంకటేశ్వర్లు, ఆకుల రవి, పంతంగి శ్రీనివాసరావు, చప్పిడి సురేష్, కూ రపాటి వెంకటర త్నం, సీపీఐ జిల్లా నాయకులు తూము కష్ణయ్య, నాయకులు కె.సుందర రావు, ఉదయ్, నాగుల్ మీరా, ముత్తయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సుబాబుల్‌కు మద్దతు ధర ప్రకటించాలి : టిడిపి



ప్రజాశక్తి -నందిగామ : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల అవుతున్న సుబా బుల్ పంటకు కనీస గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శించారు. శనివారం నందిగామ మండలం హనుమం తపురం గ్రామంలో సుబాబుల్ పంటను ఆమె పరిశీలించారు. సుబాబుల్ పంటకు కనీస గిట్టుబాటు ధర లేదని సుబాబులు పొలంలో నిలబడి నిరసన వ్యక్తం చేస్తూ సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో సుబాబుల్ రైతులకు టన్నుకు 4000 నుండి 4200 మధ్యలో ధర ఉండేదని, ఇవాళ సుబాబుల్ టన్ను ధర 1200 నుండి 1600 లేదని, ఇదేనా రైతన్న మీద వైసిపి ప్రభుత్వం అనుకున్న విశ్వసనీత అని ప్రశ్నించారు. తక్షణమే సుబాబుల్ పంటకు కనీస గిట్టుబాటు ధర 5000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జీప్లస్3 ఇళ్ల వద్ద సెల్ఫీ దిగిన సౌమ్య

నందిగామ నియోజక వర్గంలో పట్టణంలో గత ప్రభుత్వం చేపట్టిన జిప్లస్ 3 ఇళ్ళ ను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారు ణమని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల స్వామి విమర్శిం చారు. శనివారం నందిగామ పట్టణ శివారు హనుమం తుపాలెం గ్రామం వద్ద నిర్మించిన జి ప్లస్ ఇలా నిర్మాణాలను మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిశీలించారు. ఈ సందర్భంగా జి ప్లస్ ఇళ్ల వద్ద తంగిరాల సౌమ్య సెల్ఫీ దిగి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జి ప్లస్ 3 ఇళ్లను పూర్తి చేసి ప్రజలకు అందజేయాలని కోరారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం : లక్కిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్వడం 1987 -1992 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహకారంతో శనివారం వెల్వడం గ్రామంలోని మెయిన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని 200 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. చుట్టుకుదుర్ల. పుల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీనివాసరావు, రవికుమార్లు ఈ కార్యక్రమానికి వితరణగా ఇచ్చినట్లు పూర్వ విద్యార్థుల సంఘం నాయకుడు గూడూరు నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్నారై కుడుముల వెంకటనారాయణ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో మంచినీటితోపాటు మజ్జిగను పాదచారులకు అందజేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరు మురళి, అంబటి కేశవరావు, ఆనం వెంకటేశ్వరరావు, వీరంకి.శ్రీధర్, గుర్రాల కోటేశ్వర్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న నాగిరెడ్డి తదితరులు

నూతన షాదీఖానా నిర్మాణానికి శ్రీకారం

ఆర్డరు కాపీ అందజేస్తున్న ఎంఎల్ఎ ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని కోదాడ రోడ్డులో జిల్లా పరిషత్ ల్యాండ్ ఎన్ఎస్పి కార్యాలయం సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ స్థలంలో సుమారు 74 సెంట్లు సువిశాలమైన స్థలంలో ముస్లిం సోదరుల వివాహాది శుభకార్యాల కొరకు షాదీఖానా నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లా డుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు కానుకగా నూతన షాదీఖానా నిర్మాణానికి స్థలం మంజూరు చేయించామన్నారు. పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా శు భకార్యాలు చేసుకోవడానికి సరైన వేదిక లేక ముస్లిం సోదరులు ఎంతో కాలం నుండి ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని స్థానిక ముస్లిం నాయకులు తమ దష్టికి తీసుకురావడంతో విశాలమైన స్థలం కోసం అన్వేషించి జాతీయ రహదారికి అతి సమీపంలో కోదాడ రోడ్డుకు పక్కనే సుమారు 74 సెంట్లు స్థలాన్ని కేటాయించి ప్రభుత్వం ద్వారా వచ్చిన ఆర్డర్ కాపీని కమిటీ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. త్వరలో షాదీఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మరియు ఈద్గా కమిటీ ప్రెసిడెంట్ షేక్ మొహిద్దిన్, ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు సెక్రటరీ జుబేర్, జామియా మసీదు కమిటీ ప్రెసిడెంట్ జలీల్, షాదీ ఖానా కమిటీ ప్రెసిడెంట్ ఎక్బైడ్ భాష పాల్గొన్నారు.

కవి శ్రీకలం కన్నుమూత

ప్రజాశక్తి -తిరువూరు : ప్రముఖ కవి, గాందేయ వాది దారా సత్య నారాయణ (88)(కవి శ్రీకలం) అనారోగ్యంతో స్థానిక చిరాల సెంటర్ లోని స్వగహంలో శనివారం కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమారులున్నారు. సత్యనారాయణ అంటే ఎవరికి తెలియదు. శ్రీ కలం ఆంటేనే తెలుస్తుంది. 90వ దశకంలో ఆయన రచనలు పలు పత్రికల్లో ప్రచురితం అయ్యాయి. సామాజిక స్పహ కలిగిన వ్యక్తిగా కవి శ్రీ కలం గుర్తింపు తెచ్చుకు న్నారు. ఆయన మృతిపట్ల తిరువూ రు ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు కొత్తూరు గంగాధర్, గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు గుడిమెట్ల సతీష్, నాళ్ల మురళి సంతాపం వ్యక్తం చేశారు.

శ్రీ కలంకు నివాళులు : అభ్యుదయ రచయిత శ్రీ కలం మతి రచయితల సంఘానికి తీరని లోటని తిరువూరు రచయితల సంఘం ప్రధా న కార్యదర్శి రేపాక రఘునందన్ అన్నారు కవిగా, నటుడుగా, గాయ కుడిగా తిరువూరు ప్రాంతానికి చిరప రిచితుడిగా అనేక సాహిత్య కార్యక్ర మాల్లో చురుకైన పాత్ర పోషించిన వ్యక్తిగా పేరుపొందారని, ఆయన లేకుం డా తిరువూరు ప్రాంతంలో ఏ సాహిత్య సభ జరిగేది కాదన్నారు. రఘునందన్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించిన నివాళులర్పించారు.

ఓటమి భయంతోనే దాడులు : టిడిపి

ప్రజాశక్తి-వీరులపాడు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ప్రకాశం జిల్లా యర్రగొండ పాలెం లో వైకాపా దుండగులు దాడికి పాల్పడడం ఆపార్టీ పతనావస్థకు నిదర్శనమని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు కొంద్రగుంట శ్రీనివాస కుమార్ విమర్శించారు. చంద్రబాబు నాయుడుపై దాడిని ఖండిస్తూ శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైకాపా నీచరాజకీయాలు ఇప్పటికైనా మానుకోకపోతే దారుణ పరాభవం తప్పదని హెచ్చరించారు. వైకాపా దాడులకు దిగితే తెదేపా శ్రేణులు చూస్తూ ఉరుకోబోరని అన్నారు.

ఈద్గా కమిటీ సభ్యులకు చాపలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : రంజాన్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని రంగు బజార్ షాదిఖానా నందు సామినేని విమల భాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1 లక్ష 75 వేల రూపాయల విలువగల బలుసుపాడు రోడ్డు నందు గల ఈద్గా లో ముస్లిం సోదరులు నమాజ్ చేసుకోవడానికి అవసరమయ్యే చిన్న చాపలు (జనే మజ్) లను ఈద్గా కమిటీ సభ్యులకు శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను సతీమణి, సామినేని విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అందజేశారు. ఈ సందర్భంగా విమలాబాను మాట్లాడుతూ నెల రోజుల పాటు నియమ, నిష్టలతో కఠిన ఉపవాస వ్రతం ఆచరించే ఈ పుణ్య రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో ముస్లిం సోదరులు నమాజు చేసుకోవడానికి వీలుగా ఉండేందుకు కేరళ నుండి చిన్న చాపలను ముస్లిం సోదరులకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ అక్బర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు రన్ హుస్సేన్, జామియా మసీద్ ప్రెసిడెంట్ షేక్ జలీల్, వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మరియు ఈద్గా ప్రెసిడెంట్ షేక్ మోహిద్దీన్, షాది ఖానా ప్రెసిడెంట్ ఎక్బైడ్ భాష, దర్గా కమిటీ ప్రెసిడెంట్ షేక్ కాజా, ఏ ఆర్ రజాక్ డెవలపర్స్ అధినేత అబ్దుల్ రజాక్ అండ్ సన్స్, పట్టణ హాస్పిటల్ అభివద్ధి కమిటీ సభ్యులు పటాన్ అక్బర్ ఖాన్, రిటైర్డ్ ఎన్ఎస్పి సైదా, జామియా మసీదు కమిటీ సభ్యులు షేక్ అల్లా బక్షు, సుభాని, ఖాజా, రహమతుల్లా, మిసర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

గుడివాడలో రావితో ముస్లిలు

పెనమలూరు మండలం కానూరులో

గన్నవరం మండలం ముస్తాబాదలో

మొవ్వలో



పమిడిముక్కలలో

పెదపారుపూడిలో

ఉయ్యూరులో

గుడ్లవల్లేరులో



ముస్లింసోదరుడిని ఆలింగనం చేసుకున్న గుడివాడ శాసనసభ్యులు కొడాలి నాని

ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

రంజాన్ పండుగను జిల్లావ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మసీదులను సందర్శించి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

గన్నవరం : ముస్తాబాదలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మస్జిద్ ఇమామ్ హాఫీజ్ హోసీన్ ఇక్బాల్ సందేశం ఇచ్చారు. ముస్తాబాద, సూరంపల్లి, సవారిగూడెం,కొండ పావులూరు, పురుషోత్తపట్నం, సూరంపల్లి ఇండస్ట్రియల్ ఏరియా నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏర్పాట్లను జామియా మస్జిద్ కమిటీ వారు పర్యవేక్షించారు. **పెనమలూరు :** పెనమలూరు మండలం కానూరు సనత్ నగర్‌లోని మస్జిద్ ముబారక్ ఆధ్వర్యంలో కానూరు పిన్నమనేని టీచర్స్ కాలనీ పంట కాలువ రోడ్డు లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నమాజ్ జరిగింది. వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ సిద్ధిక్ మాట్లాడారు. **గుడ్లవల్లేరు :** మండలంలోని కవుతరం, వేమవరం, డోకిపర్రు, అంగలూరు, పెంజెంద్ర, ఉలవలపూడి, కట్టవాని చెరువు, సుబ్బి చెరువు గ్రామాల్లోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గం ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, టిడిపి సీనియర్ నాయకులు వెనిగండ్ల రాము, ముస్లిం సోదరులకు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. **గుడివాడ :** ఈద్-ఉల్-పితర్ (రంజాన్)ను పట్టణంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. స్థానిక ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్ ఎదురుగా గల గుల్జార్ చౌక్ మసీదు, బంటుమిల్లిరోడ్‌లోని మియాఖాన్ మసీదు, షాహీ మసీదు, నైజాంపేట, గుంటూరు మహల్లా, ముబారక్ సెంటర్, కార్మికనగర్, రూరల్ మండలంలోని కొత్త మల్లాయిపాలెం, పాత మల్లాయిపాలెం, తదితర ప్రాంతాలలో ముస్లింలు ఇమామ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. అనంతరం పేదలకు 2.5కిలోల గోధుములు, రూ.56లు పితర్ (వితరణ)గా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమలలో పలువురు నాయకులు, పార్టీల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ముబారక్ హోటల్ సెంటర్లో జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) ఆధ్వర్యంలో తోఫా, చీరలు అందజేశారు. ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ ఆశీస్సులతో జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గుడివాడ పట్టణంలోని పలువురు ముస్లిం సోదరీమణులకు రంజాన్ కానుకగా చీరలు అందజేశామన్నారు. జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్, అరుణ, నూనె అయ్యప్ప, గంట అంజి, దివిలి సురేష్, పందిళ్ళ శీను, నాగసాయి, చరణ్, శివ, జననాయకుల పాల్గొన్నారు. టిడిపి నాయకుడు వెనిగండ్ల పౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము అధ్వర్యంలో శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గుడివాడ నియోజకవర్గంలో దాదాపు 6 వేల ముస్లిం మైనార్టీ కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ఉయ్యూరులోని దయార మసీదు, జామియా మసీదు, చిన్నమసీదు, కేసీపీ సమీపాన మసీదు, రాజేంద్ర నగర్ మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. పలువురు ప్రముఖులు, రాజకీయనాయకులు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. **పెదపారుపూడి :** మండలంలోని వెంట్రప్రగడ, లక్ష్మీపురం, కొర్నిపాడు గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. షేక్ బాజీ, షేక్ బాబ్జి, సర్దార్, భాష, చోటే ,సమీర్ ,నజీర్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. **మొవ్వ :** మొవ్వ మండలంలోని మసీదులలో మత ప్రవక్తలు బోధనలు చేశారు. పేదలకు తమశక్తి మేరకు దానధర్మాలు నిర్వహించారు. పెదపూడి మసీదులో చిన్నారులు ఈద్ ముబారక్ చెప్పుకుంటూ ఆనందంగా గడిపారు. **పమిడిముక్కల :** జిల్లాలోని ముస్లిం సోదరులకు పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పమిడిముక్కల మండలంలోని అల్లీనాకిపాలెం, మేడూరు, గురజాడ, పత్తేలంక, కపిలేశ్వరపురం, వీరంకిలాకు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అలీనాకిపాలెంలో గాజిర్ సొసైటీ ఉత్తరప్రదేశ్ వారు మౌలానా సయ్యద్ హూ ఇస్ థిస్ రాజా గురువు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పమిడిముక్కల మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్, నాయకులు అక్కినేని సతీష్, మేడూరు గ్రామ సర్పంచ్ గొరిగిపూడి స్వర్ణలత, అగినపర్రు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, కో ఆప్షన్ సభ్యులు మీర్జా దినాయత్ ఆలీ, ఎంపీటీసీ సభ్యులు సాజిద్ ఆలీ, టిడిపి నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. **అవనిగడ్డ :** స్థానిక ఏడోవార్డులోని మజీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. టిడిపి మైనార్టీ విభాగం నాయకులు షేక్ బాబావలి, మొఘల్ బేగ్, అజీజ్‌జిల్లా, షేక్ ఖలీల్, టిడిపి నాయకులు బండే రాఘవ, ఘంటసాల రాజమోహనరావు, లింగం బాబూరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు రొట్టెలు పంపిణీచేశారు.

రంజాన్‌తోఫా అందజేస్తున్న వెనిగండ్ల రాము

చీరలు పంపిణీచేస్తున్న జనసేన నేత రామకృష్ణ

గోపిశెట్టి వీరాస్వామికి వంశీ పరామర్శ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ శనివారం గన్నవరం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. కాపు సమ్మేళనం గన్నవరం నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోపిశెట్టి వీరాస్వామి, ఆయన కుటుంబ సభ్యులను వంశీ పరామర్శించారు. ఇటీవల వీరాస్వామి పితృవియోగానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వంశీ, గన్నవరం జెడ్పీటీసీ సభ్యురాలు ఎఇ రాణి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి. గౌసాని, కాపు ఐక్య సమ్మేళ నాయకులు ఓలుపల్లి మోహన్ రంగా, యర్రంశెట్టి రామాంజనేయులు, గోపవరపు గూడెం సర్పంచ్ నల్లూరి వెంకటేశ్వరరావు, వైసీపీ మండల అధ్యక్షులు పడమట సురేష్, కన్వీనర్ నీలం బాలు, మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ గొంది పరంధామయ్యలు గోపిశెట్టి ఇంటికి వెళ్లి సానుభూతి తెలిపారు. ఆ తర్వాత ఎమ్మెల్యే వంశీ నెక్కలపూడి ఈశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గొల్లనపల్లి గ్రామంలో పర్యటించారు. సిమెంట్ రోడ్ల నిర్మాణానికి అవరోధంగా ఉన్న ఆక్రమణదారులతో మాట్లాడారు. అభివృద్ధి జరగాలంటే ప్రజలు సహకరించాలని కోరారు. వీరస్వామిని బుద్ధవరం సిపిఎం నాయకులు బడుగు మరియదాసు కలిసి పరామర్శించారు

గోపిశెట్టి వీరాస్వామితో మాట్లాడుతున్న వంశీ

కొసరాజు వేంకటాద్రి చౌదరి వర్ధంతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ సేవా భవనంలో శనివారం లయన్ కొసరాజు వేంకటాద్రి చౌదరి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సహకారంతో పూర్వ గవర్నర్ లయన్ పుట్టగుంట సతీష్ చేతులమీదుగా అన్నదానం, పండ్లు, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైపిసి ప్రసాద్, కొసరాజు బాపయ్య చౌదరి, గుడ్లవల్లేరు, గుడివాడ లయన్ సభ్యులు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న పుట్టగుంట సతీష్‌కుమార్

దర్గా అభివృద్ధికి కొల్లు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రంజాన్ పండగ పురస్కరించుకుని స్థానిక ఉల్లింగి పాలెం ఈద్గా దర్గాలో శనివారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలో మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈద్గా దర్గా అభివృద్ధి కోసం రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, ముస్లిం మైనార్టీ నాయకులు ఇలియాస్ షాష, ఖాజా, అబ్దుల్ అజీజ్, అమీర్, ఫిరోజ్, ఖదీర్, అబ్దుల్ అజీమ్, భాజాని, ఆరిఫ్, ఫహీం, ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లిములతో కొల్లు రవీంద్ర

మైనారిటీలకు పెద్దపీట వేసిన జగన్ : వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక పశ్చిమ నియోజకవర్గ పరిధిలో గల పలు చోట్ల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నియోజకవర్గంలోని గాంధీజీ మున్సిపల్ హై స్కూల్ గ్రాండ్, గుప్త సెంటర్ వద్ద గల షాది ఖానా గ్రౌండ్, భవానీపురం మజీద్ రోడ్, చిట్టినగర్ మోతి మజీద్ ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల వద్దకు వెళ్లి ప్రార్దనలు చేశారు. అనంతరం మైనారిటీ సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతున్న మైనారిటీలకు పెద్దపీట వేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అని అన్నారు.

ఈద్గా వద్ద సిపిఎం చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సిపిఎం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో గాంధీజీ మున్సిపల్ స్కూల్, చిట్టినగర్ ఈద్గా మసీద్ వద్ద శనివారం ముస్లిం సోదర సోదరీమణులకు,. ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ చిట్టినగర్ ఈద్గా వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి సామరస్యాలుతో జరుపుకునే రంజాన్ పండుగ శాంతి స్నేహం సామరస్యం సహనం మానవాళికి అందిస్తుందని తెలిపారు. వివిధ మతాల భాషల ఐక్యతకు నిలయమైన భారతదేశం లౌకిక సంస్కృతి ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. సర్వ మతాల సామరస్యమే భారతీయతగా మన దేశ ప్రజలందరూ చాటేందుకు పండగలు దోహద పడతాయని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏ కమల, సిపిఎం పశ్చిమ నగర నాయకులు కే సూరి బాబు, ఇవి నారాయణ, జి బాల దుర్గారావు. బి దేవి, జి నాగరాజు. ఎస్.కె చిన్న బాబు. ఎండి జిలాని తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి ఛైర్మన్ సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఛైర్మన్ కర్నాటి రాంబాబు జన్మదినం సందర్భంగా శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వేసవి సందర్భంగా ఇంద్రకీలాద్రిపై ఛైర్మన్ తన స్వంత నిధులతో ఉచిత మజ్జిగ వితరణ చేశారు. భక్తులు అధిక రద్దీ ఉన్నందున ఛైర్మన్ స్వయంగా క్యూ లైన్‌లో ఉండి భక్తులకు ఎటువంటి అసౌకర్యం రాకుండా ఏర్పాట్లు చేశారు. భవానిపురం లోని ఎస్‌కెసివి చిల్డ్రన్ ఆశ్రమంలో అనాధ పిల్లలతో కొద్ది సమయం గడిపారు. వారితో అల్పాహారం స్వీకరించారు. కనకదుర్గ నగర్‌లో పేదలకు అన్న దానం నిర్వహించారు.

మతసామరస్యాన్ని కాపాడుకుందాం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

పలుచోట్ల మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి- అజిత్‌సింగ్‌నగర్ : మత సామరస్యాన్ని పాటిద్దామని, దేశాన్ని కాపాడుకుందాంమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. నగరంలోని పలు మసీదులు, ఈద్గాల వద్ద మైనారిటీ మిత్రులకు శనివారం సిపిఎం నేతలు, కార్యకర్తలు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులకు మజ్జిగ, మంచినీరు, ఇతర పానీయాలను అందజేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రైస్తవులు అందరూ భారతీయులేనని, ఈ జీవన గమనపు సమరంలో అలుపు ఎరుగని శ్రామికులేనని పేర్కొన్నారు. మన దేశంలో లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం రాజ్యాంగం మనకు ఇచ్చిన వరాలని అన్నారు. అయితే బిజెపి ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, తన సొంత ఏజెండాని అమలు జరుపుతోందని అన్నారు. మతోన్మాదం, జాతీయవాదం ముసుగులో దేశ సంపద అయిన ప్రభుత్వ రంగాలన్నింటిని అదానీ, అంబానీ, తదితర కార్పొరేట్లకు దోచిపెట్టే పనిలో బిజెపి ఉందన్నారు. గాంధీని చంపిన గాడ్సే వారసులుగా చెప్పుకుంటూ విద్వేష భావజాలాన్ని జొప్పించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఏమి తినాలో, ఏ భాష మాట్లాడాలో, ఏమి ధరించాలో బిజెపి వారే శాసిస్తున్నారన్నారు. భారత జాతీయ సంపదను ప్రజల సంపదగా నిలబెట్టుకునేందుకు సాగే పోరాటంలో కుల మతాలకు అతీతంగా యావన్మంది ప్రజానీకం కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్ష పార్టీలు ప్రచార యుద్ధం చేస్తున్నాయనానరు. దేశంలో బిజెపి యేతర శక్తులన్నీ కలిసి ఐక్యంగా పోరాడేందుకు సిపిఎం ప్రయత్నిస్తోందని అన్నారు. అందుకు బిజెపియేతర పక్షాలన్నీ సహకరించి, కలిసికట్టుగా బిజెపిని ఎదుర్కొనేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, కార్యదర్శివర్గ సభ్యులు కే.దుర్గారావు, టీ.ప్రవీణ్, నగర కమిటీ సభ్యులు సిహెచ్.శ్రీనివాస్, జి.ఝాన్సీ, వై.సుబ్బారావు, పీరు, నాయకులు ఎస్కే నిజాముద్దీన్, యు.శివలింగేశ్వరరావు, బి.రాంబాబు, పి.సాంబిరెడ్డి, రామాంజనేయులు, బి లక్ష్మణరావు, వెంకటేశ్వర రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారులపై కొరడా

నగరం నుండి బహిష్కరణ : సిపి

ప్రజాశక్తి - విజయవాడ : అక్రమంగా గంజాయి అమ్ముతున్న జొన్నలగడ్డ సారమ్మ అలియాస్ శారదను నగరం నుండి బహిష్కరిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ కాంతి రాణా తెలిపారు. గంజాయి అమ్ముతూ పరోక్షంగా నగరంలో శాంతి భద్రతలకు భంగం కలిగించడానికి కారణం అవుతున్న అజిత్ సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన జొన్నలగడ్డ సారమ్మ అలియాస్ శారదలను నగరం నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆమె పలుమార్లు అక్రమంగా గంజాయి అమ్ముతూ పట్టుబడి అరెస్టయి జైలుకు వెళ్లి బయటకు వచ్చిన అనంతరం కూడా నేర ప్రవత్తిని మార్చుకోలేదని పేర్కొన్నారు. నగరంలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తూ, అవాంఛనీయ సంఘటనలకు, అల్లర్లకు పాల్పడి, సమాజంలో అలజడి సష్టిస్తున్న 19 మందిని ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి నుండి బహిష్కరించినట్లు తెలిపారు.

గొప్ప చిత్రకారుడు బాలి

సంతాప సభలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదులుకుని బొమ్మలు గీయడమే తన పని అని ఆత్మవిశ్వాసంతో చెప్పిన గొప్ప చిత్రకారుడు బాలి అని పలువురు కొనియాడారు. సుప్రసిద్ధ చిత్రకారుడు, కార్టూనిస్టు, కథకుడు బాలి సంతాప సభ శనివారం సాయంత్రం స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరిగింది. మల్లెతీగ, కామ్రేడ్ జీఆర్కె –పోలవరపు సాంస్కతిక సమితి, జాషువా సాంస్కతిక వేదిక, 64 కళలు.కామ్, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సంతాప సభకు కామ్రేడ్ జీఆర్కె – పోలవరపు సాంస్కతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు అధ్యక్షత వహించారు. అతిధిగా కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్ టి. జమలాపూర్ణమ్మ హాజరై బాలి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ తాను ఆంధ్రజ్యోతిలో పని చేస్తున్న రోజుల్లో బాలితో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు. బాలి గొప్ప చిత్రకారుడుగా తెలుసని, కానీ ఇటీవలే కథకులుగా కూడా రాణించారన్న విషయం తెలిసిందని అన్నారున. మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ అధ్యక్షులు కలిమిశ్రీ మాట్లాడుతూ కార్టూనిస్టుగా, చిత్రకారుడిగా ప్రసిద్ధి పొందిన బాలి చివరి దశలో కథలు రాశారన్నారు. బాలి కథా సాహిత్యాన్ని 'బాలి కథలు' పేరుతో గ్రంథంగా తీసుకొచ్చే అదష్టం మల్లెతీగకు దక్కిందన్నారు. 64 కళలు. కామ్ ఎడిటర్ కళాసాగర్ మాట్లాడుతూ ఎప్పుడూ ఎంతో ఆరోగ్యంగా వుండే బాలి గారు తన కొడుకు అమెరికాలో మంచుతుపానులో చిక్కుకుని చనిపోయిన దగ్గర నుండి బాలి గారు బాధకులోనై అనారోగ్యం పాలయ్యారన్నారు. జాషువా సాంస్కతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు, సీనియర్ కార్టూనిస్టు ఏవియం సభలో పాల్గొని బాలి చిత్రపటానికి నివాళు లర్పించారు. కార్యక్రమంలో రచయితలు గుమ్మా సాంబశివరావు, డి.శమంతకమణి, దుబ్బాక కార్తీక్, వెన్నా వల్లభరావు, చిత్రకారులు చిదంబరం, అల్లు రాంబాబు, కార్టూనిస్టులు డాక్టర్ రావెళ్ళ, ఆదినారాయణ, నాగిశెట్టి, విష్ణుభొట్ల రామకష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజధానిలో ముదురుతున్న ఇళ్ల స్థలాల వివాదం

(మొదటి పేజీ తరువాయి)

తెచ్చిన యంత్రాలను రైతులు గత మూడు రోజులుగా అడ్డుకుంటున్నారు. రాజధాని ప్రాంతంలో భూములను స్ధానికేతరులకు ఇళ్ల స్థలాలు కేటాయింపుపై రాజధాని రైతుల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. శనివారం కురగల్లులో పనులను అడ్డుకున్న రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాజధానికి భూ సమీకరణలో భూములిస్తే తమకు అప్పగించిన ప్లాట్‌లను మాత్రం అభివృద్ధి చేయకుండా రాజధానియేతర ప్రాంతాల పేదలకు అభివృద్ధి చేసిన ప్లాట్‌లను కేటాయించడం ఏమిటని వారు నిలదీస్తున్నారు. పేదలపై ప్రేమ ఉంటే రాజధాని గ్రామాల్లో ఇప్పటికే నిర్మించిన 5034 టిడ్కో ఇళ్లను వైసిపి ప్రభుత్వం ఇంత వరకు పేదలకు ఎందుకు అప్పగించలేదని రైతులు నిలదీస్తున్నారు. నాలుగేళ్లుగా ఇళ్ల కోసం 5034 మంది ఎదురు చూస్తున్నారని వారు వాపోతున్నారు.

ఘనంగా జైనుల వర్షితప్ ముగింపు ఉత్సవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జైనుల వర్షితప్ ముగింపు ఉత్సవం శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఏడాది పాటు నిర్విరామంగా కొనసాగించిన వర్షితప్ ముగింపు కార్యక్రమాన్ని జైన సంఘాల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నగరంలో నిర్వహించారు. పాతబస్తీలోని శ్రీ సంభవన్యాద్ జైన్ శ్వేతాంబర్ మూర్తిపూజక్ సంఘ్ ఆధ్వర్యంలో రెండు రోజుల ఉత్సవాన్ని స్థానిక ఎస్‌ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జైనులు ఉపవాసదీక్షలను ఆచరించిన వందలాది మంది వ్యక్తులను వివిధ వాహనాల్లో ఊరేగిస్తూ భారీ శోభయాత్రను నగరంలో నిర్వహించారు. నగరంలోని ఏ కన్వేన్షన్ సెంటర్ నుంచి ఎస్‌ఎస్ కన్వేషన్ సెంటర్ వరకూ ఈ శోభయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది జైనులు ఈ శోభయాత్రలో పాల్గొన్నారు. నత్యాలు చేస్తూ సందడి చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఉత్సవానికి సుమారు పది వేల మంది హాజరవుతున్నట్లు నిర్వాహకలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ్ అధికార ప్రతినిధి ప్రవీణ్ రాంకా, ప్రముఖ జైన గురువు పరమపూజ్య అభినందన్ చంద్రసాగర్, సంస్థ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ బోడోతరియా, ప్రధాన కార్యదర్శి పన్నాలాల్ జైన్ ఉపాధ్యక్షులు అశోక్ జైన్, జయంతిలాల్ జైన్, సహాయక కార్యదర్శి భోగిలాల్ జైన్, కోశాధికారి డుంగరమల్ జైన్, సహ కోశాధికారి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పాత ప్రభుత్వాస్పత్రి భవనం నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు శనివారం రాష్ట్ర ప్రభుత్వానికి మరో సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఉమ్మడి కష్ణాజిల్లాలోనే మహిళ ప్రసూతి ఆసుపత్రులలో మొదటి స్థానంలో ఉండి, పేద మహిళలు కాన్పుల కోసం వచ్చి ఒకే మంచం మీద ఇద్దరు ముగ్గురు కాన్పు అయిన ఉండటం చూసి చలించిపోయి ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకెళ్లిన వెంటనే రూ.18 కోట్ల నిధులు మంజూరు చేయించామని అన్నారు. పనులు ప్రారంభించి, రెండు సంవత్సరాల్లో పూర్తి కావాల్సిన ఆసుపత్రి భవనం జగన్ వచ్చి నాలుగు సంవత్సరాలైనా పూర్తి చేయలేకపోయారని అన్నారు. సగంలో ఆగిన నిర్మాణం శిధిలావస్థకు చేరిందన్నారను.

ఖేలో క్రీడాకారులకు బోట్లు అందజేత

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ప్రతి క్రీడాకారుడు విద్యార్థి దశ నుండే క్రీడల్లో ప్రధమడుగు వేసి విజయాలు సాధించి శిఖరాగ్రాలు చేరతాడని, అలాంటి సమయంలో తల్లిదండ్రుల, విద్యాలయాల, సమాజపరంగా సరైన ప్రోత్సాహం ఉంటే ఏదైనా సాధించగలరని తెలియజేస్తూ ఈ ఏడాది జనవరి 31 నుండి ఫిబ్రవరి 11 వరకు మధ్యప్రదేశ్ లో జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో పథకాలు సాధించిన నాగాయలంక చెందిన ముగ్గురు క్రీడాకారులకు, ఎస్పి పి జాషువా, గ్రీన్ స్టోన్ రియల్ ఎస్టేట్ విశ్వనాథపల్లికి చెందిన అప్పికట్ల అప్పారావు కలిసి మూడు బోట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా క్రీడాధికారిణి ఝాన్సీ పాల్గొన్నారు.

చంద్రబాబుపై దాడి హేయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలో టిడిపి అధినేత చంద్రబాబు ర్యాలీపై రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో రాళ్లదాడి జరగడం సిగ్గుచేటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాదర బోయిన ఏడుకొండలు పేర్కొన్నారు. శనివారం బుద్ధ వెంకన్న కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏడుకొండలు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

కోర్టు ప్రకటన

IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA

E.P No: 150/2019

IN

O.S No: 567 / 2016

Between :-

DHULIPALA VIJAYA LAKSHMI.

.... Degree Holder

AND

1. Chitta Lalitha Tripura Sundari and 2 others.......... Judgement Debtaors

To,

2nd Judgement Debtaor

Chitta Rama Naga Vijaya Lakshmi D/o Late Soma Sekhara Rao, Hindu, aged about 29 years R/o D.No: 23-7-27C, Giri Street, Satyanarayana puram,Vijayawada-11

పై నెంబరు ఇ.పి లో 2వ జడ్జిమెంట్ డెటార్ అయిన మీకు మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.02-05-2023న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం|| 10.30ని||లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను.లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 02-05-2023

ఇట్లు: –
U.R.P Srinivas, Advocate,
F-1, Ankur complex,Governorpet,
Vijayawada-2.Ph:9948084906

పోలీసులకు ఫిర్యాదుచేస్తున్న రావి వెంకటేశ్వరరావు

చంద్రబాబుపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి: రావి

ప్రజాశక్తి-గుడివాడ

టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రకాశం జిల్లా పర్యటనలో రాళ్ల దాడి చేసిన వైసీపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా నాయకుడైన చంద్రబాబుపై దాడి అమానుషమని ఖండించారు. చంద్రబాబుపై రోజురోజుకీ వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని వైసీపీ అవినీతి రాజకీయాలు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు వసంతవాడ దుర్గారావు, యార్లగడ్డ సుధారాణి, అసిలేటి నిర్మల, జబీన్, మెరుగుమాల బ్రహ్మయ్య, వేణుబాబు, కృష్ణ, చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి టిడిపిలో గ్రూపు విభేదాలు

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండలం కె.కొత్తపాలెం సర్పంచ్ ఏ పార్టీలో ఉన్నారో తేల్చాలని టిడిపి నాయకులు శనివారం బహిరంగంగా డిమాండ్‌చేశారు. గత ఎన్నికల్లో డబ్బు ఖర్చు

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

చేసి గెలిపించుకుంటే అధికార పార్టీతో ఇప్పుడు అంట కాగుతున్నారని విమర్శించారు. కాంట్రాక్టు దక్కలేదనే పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ పదవి కావాలో, పార్టీ కావాలో తేల్చుకోండి అంటూ అల్టిమేటం జారీచేశారు. పంచాయతీ కార్మికులను స్వంత పనులకు వాడుకున్నారంటూ ఆధారాలను సైతం బయటపెట్టారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి నుంచి చల్లపల్లి వెళ్లే కొక్కిలిగడ్డ రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మచిలీపట్నం నుంచి చెరుకుపల్లికి వివాహానికి వెళ్తున్న కారు బైకును వెనుక నుంచి ఢీకొట్టింది. తాడేపల్లికి చెందిన యువకులు మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బైక్ పై ఉన్న తాడేపల్లికి చెందిన బొడ్డు సాయికుమార్‌కు తీవ్ర, పొదిలి వెంకట శేషగిరికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటనా స్థలంలోని వారు 108కు సమాచారం అందించారు. హుటాహుటీన అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకుని విజయవాడ ఆసుపత్రికి తరలించారు. మోపిదేవి ఎస్ఐ సిహెచ్ పద్మ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కొక్కిలిగడ్డ మీదుగా యువకులు కరకట్టకు వెళ్లే సమయంలో దారితప్పి పెదప్రోలు వైపుకు వెళ్లడంతో, వెనుక తిరిగి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్నట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు.

22న సిబిసిఎన్‌సి ఆస్తుల పరిరక్షణకు చలో విశాఖ

పరిర క్షణ సమితి నాయకుడు దీపక్ కుమార్

ప్రజాశక్తి-ఉయ్యూరు

సిబిసిఎన్‌సి ఆస్తుల పరిరక్షణకు సంఘటిత ఉద్యమంలో భాగంగా మే 22న తలపెట్టిన చలో విశాఖపట్నం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీబీసీఎన్‌సీ ఆస్తుల పరిర

మాట్లాడుతున్న దీపక్‌కుమార్

క్షణ సమితి నాయకుడు పరిమి దీపక్ కుమార్ పిలుపునిచ్చారు. ఉయ్యూరు ఐబీఎం చర్చి అవరణలో శనివారం వివిధ జిల్లాలకు చెందిన సంఘ నాయకులు, పాస్టర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖపట్నంలో హిల్ క్రెస్ట్ బంగ్లా, మిగిలిన సీబీసీఎన్‌సీ ఆస్తుల అన్యాక్రాంతంపై కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా దీపక్‌కుమార్ మాట్లాడుతూ విశాఖపట్నంలో నడిబొడ్డున సీబీసీఎన్‌సికు చెందిన హిల్ క్రెస్ట్ బంగ్లా స్థలాన్ని విశాఖ పార్లమెంట్ సభ్యుడు, దెవలపర్ ఎంవీవీ సత్యనారాయణ గతనెల 26న భూమిపూజ చేసి ఎంవీవీ పీక్స్ పేరిట నిర్మాణ పనులు ప్రారంభించడాన్ని ఖండిస్తున్నామన్నారు. 1979లో సీబీసీఎన్‌సీలో ఏర్పడిన వివాదాల కారణంగా అనేక గ్రూపులుగా విడిపోయి ఐక్యత కోల్పోయి సంస్థ ఆశయాన్ని నీరుగార్చడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని బాప్టిస్టులు, బాప్టిస్తేతరులు వారికి అనుకూలంగా వినియోగించుకుంటూ సీబీసీఎన్సీ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. స్థలాలపై వివాదం హైకోర్టులో ఉన్నప్పటికీ అన్యాక్రాంతం యథేచ్ఛగా సాగిపోతోందన్నారు. సీబీసీఎన్‌సీ స్థలంలో ఉన్న చర్చిని తొలగించి పార్లమెంట్ సభ్యుడు సత్యనారాయణ బాలాజీ దేవాలయం నిర్మిస్తున్నారని ఇది చాలా విచారకరమన్నారు. సీబీసీ ఎన్ సి ఏడు జిల్లాల్లోని నాయకులు కలిసి చర్చించి ఆస్తుల పరిరక్షణకు చేపట్టాల్సిన కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈనెల 24వ సీబీ సీఎన్సీ జిల్లా కలెక్టర్ల ద్వారా ఈవిషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తామన్నారు. అదే తేదీ నుంచి అన్ని సీబీసీఎన్ చర్చిల ద్వారా పోస్టుకార్డు ఉద్యమం, మేనెల 22న చలో విశాఖ కార్యక్రమం నిర్వహించి క్రైస్తవ సంఘాలన్నీ అక్కడకు చేరుకుని ప్రత్యక్ష కార్యాచరణ ద్వారా నిరసన తెలియ పరచాలని తీర్మానించామన్నారు. ఆర్.ఎస్.జాన్, ఏడీకే జాన్, జె.జాన్విక్టర్, కె.సుధీర్బాబు, ఏ.శామ్యూల్ తదితర నాయకులు, పాస్టర్లు, పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు అభినందన

ఉంగుటూరు : అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకున్న పెద్ద ఆవుల చెందిన ఉపాధి కూలీలందరికీ వ్యవసాయ కార్మిక సంఘం తరఫున ప్రత్యేకమైన అభినందనలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురాల రాజేష్, సహాయ కార్యదర్శి అజ్మీరు వెంకటేశ్వరరావు తెలిపారు. బాధితులకు సహాయం చేయటంలో కూలీలు ఐక్యత ప్రదర్శించారని పేర్కొన్నారు. మిగతా చోట కూడా ఇదే స్ఫూర్తిని ప్రదర్శించాలని కూలీలకు పిలుపునిచ్చారు. ఇల్లు కాలిపోయిన వారిని ఆదుకోవాలని చెప్పి కూలీలను ప్రోత్సహించి ఆర్థిక సహాయం చేయాలని కోరిన ఎఫ్ఎ వెంకటరమణకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.


బుల్లెట్ ధర్మారావును సత్కరిస్తున్న కాపుసంఘం నేతలు

బుల్లెట్ ధర్మారావుకు సత్కారం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

రాష్ట్ర కాపు జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) గౌరవాధ్యక్షులు, రాధా రంగా మిత్రమండలి కృష్ణాజిల్లా అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావుకు మచిలీపట్నంలో కూనపురెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆవరణలో ప్రముఖ న్యాయవాది సోడిశెట్టి బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా రంగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బుల్లెట్ ధర్మారావును అభినందించి రాష్ట్ర కాపు జేఏసీ గౌరవ అధ్యక్షులుగా పదవిని ఇవ్వడం చాలా గొప్ప విషయమని కాపు సంక్షేమ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వరుదు రమాదేవి అన్నారు. ఆ పదవితో కాపులకు రిజర్వేషన్ అమలుపరిచేలా చూడాలని కాపులకు తగిన న్యాయం చేయాల్సిందిగా అందరిని కలుపుకుని ముందుకెళ్లాలని సూచించారు. బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ తనకు పదవి రావటానికి కృషిచేసిన రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు అమ్మ శ్రీనివాస్ నాయుడు, భవిశెట్టి ప్రసాదరావు, పొన్నూరు కుమార్, కాపు జేఏసీ కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత బుల్లెట్ ధర్మారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంతం గజేంద్ర, కూనపురెడ్డి బ్రహ్మయ్య, తోట రంగనాథ్, కొట్టే వెంకట్రావ్,లంకి శెట్టి నీరజ, తోట విజయకుమారి, కటకం ఆంజనేయులు, వెన్నా నాగ పణి, తలారి నాగమల్లేశ్వరరావు, మత్తి వెంకటేశ్వరరావు, సూరిశెట్టి హరికృష్ణ, వాలిశెట్టి సుధాకర్, కూనపురెడ్డి సుబ్బారావు, నిజాంపేట బాలాజీ, హోస్పిటల్ నరసింహారావు, ఆలపాటి రమేష్, మండపం శ్రీను, నిజాంపేట హేమ, నీలం, సాయి, టీ క్యాంటీన్ విష్ణు, విన్నకోట సుబ్బారావు, చలమలశెట్టి రామకృష్ణ, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, జాషువా, మట్టా దత్తుడు, గోల్డ్ షాప్ మల్లి, చలమలశెట్టి శ్రీనివాస్, కాట్రగడ్డ నాగమల్లేశ్వరావు పాల్గొన్నారు.

బండి రామకృష్ణ ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ఐదో

ఆర్థిక సహాయం అందజేస్తున్న బండి రామకృష్ణ

డివిజన్‌కు చెందిన సాయి వెంకట్ తల్లి అనారోగ్యం కారణంగా ఆర్థిక ఇబ్బందులు నెలకొన్న నేపథ్యంలో ఫీజు కట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న 5వ డివిజన్ ఇన్‌ఛార్జి త్రిపురారి తరుణ్ తన మిత్రుల సహకారంతో రూ.10వేలు సమీకరించి శనివారం మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ చేతుల మీదుగా సాయి వెంకట్ తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు తలెత్తినా పిల్లల చదువులు ఆపరాదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, డివిజన్ ఇన్‌ఛార్జిలు పినిశెట్టి వేణు, కర్రీ మహేష్, ఈవన మణి బాబు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ

శ్రీ కష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. శనివారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో ఉప్పల వెంకటేశ్వరరావు

అన్నదానం చేస్తున్న నాయకులు

ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు ప్రజ్ఞతబాబు వితరణతో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బొగ్గరపు తిరుపతయ్య, యలమర్తి కృష్ణారావు, ఎం.రామోహనరావు, ఎన్.శరత్‌కుమార్‌రెడ్డి, జాజుల తాతారావు, చంటి, మాకుల సత్యం, కంతేటి హరిబాబు, సిహెచ్ హరిప్రసాద్, కె.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ఐసిడిఎస్ ప్రాజెక్టు బందరు రూరల్ పరిధిలోని బందరు, గూడూరు, పెడన మండలాల్లో మినీ అంగన్ వాడీ కార్యకర్త, అంగన్ వాడీ సహాయకురాలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతున్నామని సిడిపిఒ ఒక ప్రకటనలో కోరారు. బందరు మండలంలో మినీ అంగన్ వాడీ కార్యకర్త పోస్టులకు క్యాంబెల్ పేటబి2 (ఎస్‌టి), రాయపల్లి (బిసి బి) అంగన్ వాడీ సహాయకురాలు పోస్టులకు, గరాలదిబ్బ (బిసిబి), రుద్రవరం (ఎస్ సి) గూడూరు మండలంలో అంగన్ వాడీ సహాయకురాలు పోస్టులకు గూడూరు బి4 (ఓ సి), తరకటూరుబి3(ఓసి), పెడన మండలంలో అంగన్ వాడి సహాయకురాలు పోస్టుకు చెన్నూరు బిటి(బీ సిబిడి)లకు అర్హతలు కలిగిన వివాహిత మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని పేర్కొన్నారు. మే ఒకటో తేదీన సాయంత్రం 5 గంటల్లోపు బందరు రూరల్ ఐసిడిఎస్ కార్యాలయంలో స్వయంగా అందజేయాల్సిందిగా కోరారు. అంగన్ వాడీ కార్యకర్త, మినీ అంగన్ వాడీ కార్యకర్త, ఒగన్ వాడీ సహాయకురాలు పోస్టుకు 10వ -తరగతి పాసై ఉండాలని తెలిపారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి రేటింగ్ అండర్ -17 చెస్ టోర్నీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పోరంకిలోని గ్రీన్ స్కూల్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి రేటింగ్ అండర్ -17 బాలికల చెస్ టోర్నమెంట్ మూడవరోజు ఆటను కె.ఎల్.యూ. స్పోర్ట్స్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ డాక్టర్ కె.సుజాత, మెప్మా స్టేట్ మిషన్ మేనేజర్ యన్.యన్. ఆర్.శ్రీనివాస్ మొదటి ఎత్తు వేసి ప్రారంభిం చారు. శనివారం పాఠశాల ఆవరణలో మూడవరోజు టోర్నమెంట్ ఉత్సాహభరితంగా జరిగింది. టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ ఎ.ఉదయకుమార్ సమక్షంలో ఆడిట ఆట డ్రాగా ముగిసింది. ఆటోర్నమెంట్‌లో మొత్తం 50 మంది క్రీడాకా రిణులు పాల్గొంటున్నారని కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ యన్.యం. ఫణికుమార్ తెలిపారు. ఈపోటీలలో ప్రతిభ కనపరచిన ఇద్దరు క్రీడాకారిణులను మే 1వ తేదీ నుండి 9 తేదీ వరకు పంజాబ్‌లో జరిగే జాతీయస్థాయి చెస్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు.

సత్య హరిశ్చంద్ర నాటక ప్రదర్శన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాజీ సర్పంచ్ జొన్నాభట్ల సూర్యనారాయణ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు గ్రామంలోని రాజగోపాలస్వామి దేవాల యంలో శుక్రవారం రాత్రి సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. సత్య హరిచంద్ర నాటకాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలనాటి కలలను ప్రోత్సహించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉందని, నాన్న జ్ఞాపకార్థం గ్రామంలో సత్య హరి చంద్ర పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించినట్లు వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు సతీష్ శర్మ తెలియజేశారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

- ఉచితంగా పుస్తకాల పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పుస్తకాలు చదవడం వలన విజ్ఞానంతో పాటు సామాజిక అంశాలపై కూడా పట్టు పెరుగుతుందని సిద్దార్ధ అకాడమి అధ్యక్షులు డాక్టర్ సి.నాగేశ్వరరావు అన్నారు. పుస్తక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో బెంజిసర్కిల్ వద్దగల సర్వోత్తమ భవన్ నందు ఉచిత పుస్తకాల పంపిణీని శనివారం ఉదయం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విజ్ఞానంతో పాటు వికాసం, సామాజిక అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. నేడు పుస్తకాలకు ఆదరణ పెరుగుతుందని, విజయవాడ నగరంలో ఉచితంగా పుస్తకాల పంపిణీ చేయడం మంచి పరిణామమని విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ప్రదాన కార్యదర్శి డాక్టర్ రావి శారద మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఈపుస్తక ప్రదర్శన ద్వారా రెండు లక్షలకుపైగా ఉచితంగా పుస్తకాలను అందించినట్లు తెలిపారు. దాతలు తమకు ఇచ్చిన ఈపుస్తకాలను అందరికీ అందించడం పుస్తక దాత, పుస్తక స్వీకర్తకు కూడా సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఇందులో సాదారణ గ్రంథాలతో పాటు తత్వశాస్త్రం, మతాలు, ఆధ్యాత్మిక, సాంఘిక, భాష, ఇంజనీరింగ్, వైద్య, విజ్ఞాన శాస్త్రాలు, కళలు, తెలుగు, ఆంగ్ల సాహిత్య గ్రంథాలు,చరిత్ర, బాల సాహిత్యం, వ్యక్తిత్వ వికాసం

పుస్తకాలు ఎన్నో ఉన్నాయన్నారు. పదవ, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సంబంధించిన వివిధ విద్యా సంస్థల స్టడీ మెటీరియల్స్‌తో కలిపి దాదాపు 50 వేలకుపైగా పుస్తకాలు ఉన్నాయని, రెండు రోజుల పాటు జరిగే ఈప్రదర్శనలో ప్రతి ఒక్కరూ రెండు పుస్తకాలను ఉచితంగా తీసుకువెళ్లవచ్చని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనుల పరిశీలన

- మిగిలిన పనులు సత్వరమే పూర్తి చేయాలి
- కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి-విజయవాడ : నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను పూర్తి చేయాలని క్వాలిటి కంట్రోల్ అధికారులను నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. స్వరాజ్యమైదానంలో జరుగుతున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు, కారిడార్ మొత్తంలో గ్రానైట్ ఫుట్ పాత్, ల్యాండ్ స్కెఫ్,కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. అన్ని భాగాలు కలిపి చాలా జాగ్రత్తగా విగ్రహ నిర్మాణం చేయాలని కమిషనర్ ఆదేశాలు. ఈ ప్రాజెక్టు అద్భుతమైన ప్రాజెక్ట్ అని.. ఎక్కడ పొరపాట్లు లేకుండా అంబేద్కర్ విగ్రహ నిర్మాణం జరగాలని సూచించారు. ప్రధాన విగ్రహంతో పాటు మిగిలిన పనులు సైతం నిర్దేశించిన సమయంలోపు పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్లను కమిషనర్ ఆదేశించారు. అదేవిధముగా నిర్ణీత గడువు లోపుగా అన్ని అభివద్ధి పనులను పూర్తి చేయాలని, అవసరమైనచో అదనంగా కార్మికులను ఏర్పాటు చేసుకుని,రాత్రి వేళలలో కూడా పనులు వేగవంతం చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుకున్న సమయానికి అంబేద్కర్ స్మృతివనం,

విగ్రహ పనులను పరిశీలిస్తున్న కమిషనర్‌స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విగ్రహం పూర్తి చేయాలని కాంట్రాక్టర్స్ కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఎపీ.ఐ.ఐ.సీ అధికారులు, కే.పి.సి. ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆన్ మునీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా పేదలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు షేక్ మునీర్ అహ్మద్ తెలిపారు. లబ్బీపేటలోని సంస్థ కార్యాలయంలో పేదలకు రంజాన్ కిట్లను శనివారం ఉదయం అందచేశారు. ఈసందర్భంగా మునీర్ అహ్మద్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా రంజాన్ కిట్లను 200 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు.. అలాగే పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను కూడా అందిస్తున్నామని తెలిపారు.

'ఉపాధి' పరిరక్షణకు సమరం

వీక్షణం

కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తోంది. ఉపాధి హామీ పనులకు అంచలంచెలుగా బడ్జెట్లో నిధులను కుదిస్తోంది. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ చట్టం పరిరక్షణ, పేదలకు భూమి, ఇళ్ల సాధనకు, గ్రామీణ పేదల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమ కార్యాచరణకు దిగింది. కేంద్ర ప్రభుత్వ విధానాలపై సమర శంఖం పూరించింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14 నుండి 19వ తేదీ వరకు కష్ణా జిల్లాలో మూడు సైకిల్ యాత్రలు నిర్వహించింది. మచిలీపట్నంలో ప్రారంభ సభ నిర్వహించిన అనంతరం ఈ మూడు సైకిల్ యాత్రలు కృష్ణాజిల్లావ్యాప్తంగా సాగాయి. మొదటి యాత్ర బంటుమిల్లి, పెడన, గుడ్లవల్లేరు, గుడివాడ మీదుగా నందివాడ మండలం జొన్నపాడు, బుడమేరు వంతెన, పుట్టగుంట మీదుగా నందివాడ వరకూ సాగింది. అలాగే రెండో యాత్ర మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి, అవనిగడ్డ మీదుగా కోడూరు వరకూ జరిగింది. మూడో యాత్ర పామర్రు, పమిడిముక్కల, తోట్లవల్లూరు, కంకిపాడు, ఉయ్యూరు మీదుగా పెదపారుపూడి మండలం వెంట్రప్రగడలో ముగిసింది. రోజుకు ఐదు గ్రామాల చొప్పున మూడు బృందాలు ప్రతి రోజూ 15 గ్రామాల్లో పర్యటించాయి. ఈ యాత్రల్లో క్షేత్ర స్థాయిలో ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి నేతలు క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం ప్రాధాన్యత, కేంద్రం ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను నేతలు కార్మికులకు వివరించారు. జిల్లాలో నేటికీ సుమారు 75 శాతం మంది ప్రజలు గ్రామాల్లో నివసిస్తున్నారు. వీరిలో 80 శాతం మంది గ్రామీణ నిరుపేదలుగా ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. వీరిలో అధికశాతం వ్యవసాయ ఆధారిత కూలిపనులు, ఉపాధి హామీ పనులపై ఆధారపడి జీవిస్తున్నారు. అలాగే ప్రభుత్వాలు తాము లక్షల ఎకరాలు పంచామని ఎన్ని గొప్పులు చెప్పుకున్నా నేటికీ గ్రామాల్లో భూకేంద్రీకరణలో పెద్దమార్పు రాలేదు. గ్రామాల్లో నివశించే దళితుల్లో 70 శాతం మంది, ఇతర బిసి తరగతుల పేదల్లో 40 శాతం మంది భూమి లేని నిరుపేదలు ఉన్నారు. మరోవైపు చేపలు, రొయ్యల అక్రమసాగు విపరీతంగా పెరిగింది. దీంతో వేల ఎకరాల అసైన్డ్ భూములు, సముద్రతీర బంజర్లు పెద్దల చేతుల్లోకి వెళ్లిపోయాయి. అలాగే లంకల్లో వేల ఎకరాలు భూకామందుల చేతుల్లో ఉన్నాయి. అయినా రెవెన్యూ అధికారులు గుడ్లప్పగించి చూస్తున్నారు. అలాగే ఉపాధిహామీ చట్టం వచ్చిన దగ్గర నుండి దాన్ని ఎలా ఎత్తివేయాలని ప్రభుత్వాలు ఆలోచిస్తూనే ఉన్నాయి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి గ్రామాల్లో అగ్రకుల పెత్తందారులు, ధనిక రైతులు ఈ చట్టాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వాలపై వత్తిడి పెంచుతున్నారు. దీనిలో భాగంగానే రెండు పూటలా పని చేయాలని, ఆన్లైన్ మస్తర్లు నమోదు చేయాలని, మేటికి ఇచ్చే పారితోషికం ఎత్తివేయడం, ఎఫ్ఎలను తొలగించడం వంటి కుట్రలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముమ్మరం చేసింది. నిజానికి ఈ చట్టం లేకుంటే 2020, 2021 కరోనా కాలంలో చాలామంది ఆకలితో చనిపోయేవారని అంచనా. 2023-24 బడ్జెట్లో కేంద్రం రూ.30 వేల కోట్ల నిధులను ఉపాధి హామీ చట్టానికి తగ్గించి వేసింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఉపాధి కూలీలను పుట్టెడు కష్టాలకు గురిచేస్తున్నాయి. బడ్జెట్ కేటాయింపుల్లో కోత పెట్టడంతో రోజువారీ పని దినాల్లో తగ్గిపోతున్నాయి. పని ప్రదేశాల్లో టెంట్లు సమకూర్చక పోవడంతో వేసవి మండు టెండలోనే కూలీలు పని చేయాల్సి వస్తోంది. వ్యవసాయ యాంత్రీకరణ, ఆక్వాసాగు విస్తీర్ణం పెరగడంతో ఏటేటా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు పని దినాలు తగ్గిపోతున్నాయి. జిల్లావ్యాప్తంగా 3,15,285 జాబ్ కార్డులున్నాయి. ఇంకా వేలాది దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. ఉపాధి అవసరాన్ని జాబ్‌కార్డులు, దరఖాస్తులు తేటతెల్లం చేస్తున్నాయి. ఏడాదికి జాబ్ కార్డుకు 100 రోజులు పనులు కల్పించాలని చట్టం చెపుతున్నా ఆచరణలో సగటున 45 రోజులకు మించి పనులు ఇవ్వడం లేదు. జగనన్న గృహ నిర్మాణ పథకం కింద గృహం నిర్మించుకున్న కుటుంబాలకు ఏడాదిపాటు ఉపాధి హామీ కూలికి వెళ్లే అవకాశం లేకుండా పోతోంది. ఉపాధి చట్ట ప్రకారం కార్మికులకు కల్పించాల్సిన సౌకర్యాలు మృగ్యమయ్యాయి. గతంలో ఒక్కో కార్మికునికి రోజుకి ఇచ్చే రూ7.50 లను ఇవ్వకుండా నిలిపివేశారు. కూలీలు ఉపయోగించే పొలుగుకు రోజుకి రూ.15, తట్టకి రూ 3 ఇవ్వాల్సి ఉన్నా ఆచరణకు నోచుకోవడం లేదు. ఉపాధి కూలీలకు హాజరు విధానంలో మ్యాన్యువల్ విధానాన్ని తొలగించి ఆన్లైన్‌లోనే మస్తర్లు వేయాలనే నిబంధనలు పెట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో సెల్‌ఫోన్లకు సిగ్నల్స్ అందక పని ముగిసిన తర్వాత కూడా మస్తర్లు వేయడానికి కూలీలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. తాజాగా రోజులో రెండు పూట్లా పనికి హాజరు కావాలనే నిబంధన విధించింది. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధి కార్మికులకు దన్నుగా నిలిచింది. ఉపాధి కార్మికుల సమస్యలను అజెండా తీసుకుని జిల్లావ్యాప్తంగా సైకిల్ యాత్రలు నిర్వహించింది. ఈ యాత్రలకు ఉపాధి కార్మికుల నుండి అనూహ్య స్పందన లభించింది. నేతలు నేరుగా కార్మికుల వద్దకే వెళ్లి వారితో కలిసిపోయి క్షేత్రస్థాయిలో కార్మికులకు ఎదురవుతున్న సమస్యలను అధ్యయనం చేశారు. మండుటెండలోనూ సైకిళ్లపై ప్రయాణించి ఉపాధి చట్టాన్ని నిలబెట్టుకోవాల్సిన ఆవశ్యకతను, మరింత మెరుగుపర్చుకోవడానికి చేయాల్సిన పోరాటాలను నేతలు వారికి వివరించారు. అంతేగాక ఉపాధి హామీ పనులను రెండు వందల రోజులకు పెంచాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధి హామీ పనులకు కేంద్ర బడ్జెట్‌లో రూ.1.60 లక్షల కోట్లు కేటాయించాలని, ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఈ సమస్యల పరిష్కారానికి పేద ప్రజల ప్రియతమ నేత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి రోజైన మే 19న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు పెద్దఎత్తున తరలి రావాలని నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలో కార్మికులు అందుకు సన్నద్ధమవుతున్నారు.

ఎం.బి.నాథన్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.